

# సింహాసనం

— సత్యం మండపాటి

గబగబా స్ట్రెచర్‌ని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకు వెళ్ళారు.

స్ట్రెచర్‌మీద అప్పారావ్ నీరసంగా మూలుగుతున్నాడు.

అతని మూలుగు భర్తృహరి తన్నినా, సిగ్గులేకుండా అతని కాళ్ళు పట్టుకుని, దేబిరిస్తూ ముక్కు చీది పారేస్తున్న తెలుగు సినిమా పతివ్రత హీరోయిన్ మూలుగులా లేదు.

చాలా నీరసంగా ఎన్నో రోజుల క్రితం అన్నం తిన్నవాడు, ఏడుద్దామనుకుని ఏడవలేక మూలిగినట్టుగా వుంది.

స్ట్రెచర్ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళగానే ఆపరేషన్ థియేటర్ తలుపు మూసుకుంది.

బయట బోర్డుమీద "ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్" అని వ్రాసి వుంది

లోపల ఓ ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు నర్సమ్మల సహాయంతో అప్పారావ్ అనబడే కాణీకి ఠికాణా లేని ఆ దౌర్భాగ్యుడి, పొట్టను రెండు భాగాలుగా చీలుస్తున్నారు— ఆ పొట్ట ఏనాడూ కడుపునిండా అన్నానికి నోచుకోని కారణంగా, ఖాళీగా వుంది. అంటే పూర్తిగా ఖాళీగా వుందని కాదు. ఉండవలసిన కండలు, కండరాలూ పెరగవలసినట్టు పెరగనందువల్ల, పులికోసం కట్టిన బోనులో పిల్లిపిల్లను వదలినట్టుగా వుంది.

ఆపరేషన్ థియేటర్ బయట ఆత్రుతగా నుంచున్న అప్పారావ్ భార్య, చూసేవాళ్ళకి ఆమె ఎప్పుడు స్పృహతప్పి పడిపోతుందా అనేంత కంగారుగా, నీరసంగా వుంది.

లోపల అప్పారావ్‌కి ఆపరేషన్ జరుగుతుంటే, బయట నుంచున్న అప్పారావ్ భార్యకి చెమటలు పోస్తున్నాయి

గంట గడిచింది.

ఆపరేషన్ థియేటర్ తలుపు తెరుచుకున్నది.

ఒక నర్సు హడావిడిగా బయటకు వచ్చింది.

గాబరాగా చూస్తున్న అప్పారావ్ భార్యను, గమనించి కూడా గమనించనట్టుగా చకచకా, అదే వరండాలో చివరగా వున్న బ్లడ్ బాంక్‌లోకి పరుగెత్తినట్టుగా నడిచింది

అప్పారావ్ భార్య (మాటిమాటికీ అలా అనటం బోరుగా వుంది. ఇకనుంచీ అలివేలు అందాం)— అలివేలు చటుక్కున అక్కడ వున్న బల్లమీద కూలబడింది. అలా కూలబడకపోతే, ఇంకో క్షణంలో కళ్ళు తిరిగి క్రింద పడేదన్నమాట. తలవంచి, వళ్ళో పెట్టుకుని, మళ్ళీ ఈ లోకంలోకి వద్దామని ప్రయత్నం చేస్తున్నది.

బ్లడ్ బాంక్‌లోకి వెళ్ళిన నర్సమ్మ రక్తం నిండుగా వున్న ఒక సీసాతో, బయటకు వచ్చి, ఈసారి నడుస్తున్నంత వేగంగా పరుగెత్తుతూ, మళ్ళీ ఆపరేషన్ థియేటర్ లోకి దూరింది.

అలివేలు తలఎత్తి నర్సమ్మను చూడలేదు కనుక, మళ్ళీ గాబరాపడ నవసరంలేకుండా, అలానే కూర్చుని వుంది.

మళ్ళీ ఇంకో గంట గడిచింది.

ఈసారి ఆపరేషన్ థియేటర్ తలుపులు బార్లా తెరుచుకున్నాయి.

డాక్టరుగారు టవల్‌తో చేతులు తుడుచుకుంటూ బయటకు వచ్చారు.

అలివేలు లేచి నిలబడింది. చేతివేలు అసహనంగా నొక్కుకుంటూ "ఎలావుంది డాక్టరుబాబూ" అన్నది— ఆ మాటలు సరిగ్గా పనిచేయని టెలిఫోన్ రిసీవర్‌లోనించి వచ్చినట్టుగా వున్నాయి.

ఆ డాక్టర్ గారింట్లోనూ టెలిఫోన్ వుంది కనుక, ఆ మాటలు ఆయన ఫాలో అవగలిగాడు.

"బాగానే వుందమ్మా—ఏమీ ఫరవాలేదు—ఒక సీసా రక్తంకూడా ఎక్కించాం— మత్తుమందు దిగిపోయేదాకా రికవరీ రూంలో అబ్జర్వేషన్‌లో వుంటాడాయన. తర్వాత వార్డులోకి తీసుకెళ్ళవచ్చు." ఆయనా మానసిక- శారీరక శ్రమమీద వున్నాడేమో, బయట వీస్తున్న చల్లని గాలిని గుండెనిండా పీల్చుకుని ముందుకు వెళ్ళిపోయాడు.

అక్కడ చుట్టుప్రక్కల దేవుడి పటాలేం లేవు కనుక, తను నమ్మిన దేవుడికి మనసులోనే దండం పెట్టుకుని, మళ్ళీ కళ్ళు తిరుగుతాయేమోనని భయపడి— ఆ బెంచీమీద అలానే కూలబడింది అలివేలు.

తర్వాత రెండు గంటలు గడిచాయి.



అప్పారావ్‌కి మత్తుమందు ప్రభా ం తగ్గిపోయింది.

కళ్ళు తెరిచాడు.

దాహంగా వుందన్నాడు.

నర్సమ్మ బయటకు వచ్చి, అ వేలును లోపలకు పిల్చుకుపోయింది. అప్ ్రావ్‌ని అలా చూడగానే అలివేలు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

అప్పారావ్ అనునయంగా ( మెవేపు చూసి, జీవంలేని నవ్వు నవ్వాడు. వ్వటం అవగానే, దాహంగా వుందన్నాడు.

అలివేలు 'నా మతి మండిపోను ' అనుకుంటూ తను తెచ్చిన ఫ్లాస్కులో ి కాఫీలాంటి ద్రవాన్ని, అతనిచేత త్రాగిం ంది.

అప్పారావ్ అది త్రాగి, కళ్ళు మూసుకున్నాడు.

డాక్టర్ వచ్చి అప్పారావ్ నాడి పరీక్షించి "నౌ హి యీజ్ ఆల్‌రైట్ — నో ప్రాబ్లమ్" అన్నాడు, అలివేలుతో. అలివేలు ( అతను ఏ భాషలో మాట్లాడేడో కూడా అర్థ ంకాలేదు.

ప్రక్కనేవున్న మలయాళం నర్ ్, అతని ఇంగ్లీషుని, తెలుగులోకి అనువాదం చేసి, అలివేలుతో చెప్పింది.

డాక్టర్ పోతూ పోతూ ి ళయాళం నర్స్‌తో — "ఇతన్ని జనరల్ ి ర్డ్ బెడ్ నెంబర్ 42 కు తీసుకెళ్ళండి" అని ెలుగులో చెప్పి వెళ్ళిపోయాడు.

అలివేలు, అప్పారావ్‌కు మెడ ాకా కప్పి వున్న దుప్పటిని సరిదిద్ది, చెది న అతని జుట్టులోకి చేతులు పోనిచ్చి లాలిం పుగా నిమిరింది.

అప్పారా ్ మళ్ళీ- మందహాసం చేశాడు. మందహాసం చేయటం అవంగానే- దాహంగా వుందన్నాడు.

అలివేలు ఫ్లాస్కులో మిగిలిన కాఫీలాంటి ద్రవాన్ని అ ినికి ఇచ్చింది.

ఈలోప నర్సమ్మ స్ట్రెచర్‌నూ, దాన్ని మోసే మను ులనూ వెంటబెట్టుకునివచ్చింది.

నర్సమ్మ అప్పారావ్‌తో నెమ్మదిగా అన్నది "జనరల్ వార్డులో 42 నెంబర్ బెడ్ యిచ్చారు. మిమ్మల్నిక్కడకు తీసుకువెళ్ళటానికే ఈ స్ట్రెచర్ తెచ్చింది."

అప్పారా ్ ఎందుకో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

"నేను ాను!" అన్నాడు.

అలివేలు, నర్సమ్మ, స్ట్రెచరూ, దాన్ని మోసుకుపో టానికి వచ్చిన మనుషుల్లాంటి వాళ్ళూ అంచరూ ఆశ్చర్యపోయారు. ఎవళ్ళ ముక్కులమీ ద వాళ్ళ వేళ్ళు వేసుకున్నారు.

"అక్కడ మంచి బెడ్, అదీ వున్నది. ఇది రికవరీ రూమ్. ఇక్కడ ఎక్కువసేపు వుండకూడదు!" అన్నది నర్సమ్మ మళ్ళీ.

"నేను రాను" అన్నాడు అప్పారావ్ దృఢంగా.

"ఎందుకని!"

"నేను ఈ మంచం వదిలి రాను."

"ఎందుకని?" నర్సమ్మ ఈసారి గద్దించి అడిగింది.

"నేను రాను — అంతే" అప్పారావ్ మంచాన్ని రెండు చేతులతో గట్టిగా పట్టుకుంటూ అన్నాడు.

అలివేలు అన్నది "ఇక్కడ వుండకూడదుటండీ — ఆ వార్డుకు పోదాం — అక్కడా బాగానే వుంటుంది కదా."

"నేను రానని చెబుతే నీక్కాదు. నేను ఈ మంచం దిగను అంతే!" మొండిగా, అన్నాడు అప్పారావ్.

అక్కడవున్న అందరికీ అదో వింతలా అనిపించింది. నెమ్మదిగా, అణుకువగా వుండే అప్పారావ్ ఎందుకు ఇంత గట్టిగా మంచం దిగనని చెబుతున్నాడు.

ఈ లోపల స్ట్రెచర్ మోసే మహానుభావుల్లో ఒక మహాశయుడు డాక్టరుగారిని పిలుచుకు వచ్చాడు.

డాక్టర్ వచ్చి "ఇదుగో అప్పారావ్- ఏమిటా మాటలు- నిన్నేం బయట పారేయటం లేదుకదా- వార్డులోని బెడ్ కి పొమ్మంటున్నాం. దీనికోసం అంత మొండికేస్తే ఎలా- ఎవరన్నా వింటే నవ్వుతారు- నువ్వు నడవనవసరం కూడా లేకుండా వాళ్ళే మోసుకు పోతారు- వెళ్ళు వెళ్ళు వార్డులోకి!" అన్నాడు.

అప్పారావ్ "నేను వెళ్ళను- నేను ఈ బెడ్ దిగను" అన్నాడు. అనటం అవగానే దాహం వేస్తున్నది అన్నాడు.

అలివేలు ఫ్లాస్కులో ఏమీ లేనందువల్ల, ప్రక్కన వున్న కూజాలోని నీళ్ళు అందించింది.

అవి త్రాగి "నేను ఈ బెడ్ దిగను" అన్నాడు అప్పారావ్ మళ్ళీ.

డాక్టర్ మళ్ళీ నచ్చజెప్పబోయాడు.

అప్పారావ్ వినలేదు. "న సేమి రా" అన్నాడు.

"నసేమిరా అంటే ఏమిటి?" అని గోడ మీద వున్న చిన్న బల్లి పెద్దబల్లిని అడిగింది.

"ష్! గోల చేయకుండా విను" కసిరింది పెద్దబల్లి.

ఈలోగా ఇద్దరు తోటీలు బలవంతంగా అప్పారావ్‌ను మంచం మీదనుంచి దించబోయారు. అతను మంచంమీదనుంచి చచ్చినా దిగనన్నాడు. మంచాన్ని గట్టిగా రెండు చేతులతో పట్టుకున్నాడు.

"దిగనుకాక, దిగనుకాక, దిగనుకాక దిగను" అన్నాడు.

డాక్టర్‌గారికి అతని మనస్తత్వం ఆశ్చర్యంగా వుంది. ఏమిటీ ఇలా అంటున్నాడీ అర్భకుడు- ఇతనిలో ఇంత పట్టుదల ఎక్కడ




నుంచి వచ్చిందిః ఆపరేషన్‌లో ఏదం నా పొరపాటయిందాః ఏమీ అర్థంకాక ట్టు పీక్కున్నాడు డాక్టర్‌గారు.

కిసుక్కున నవ్వింది. గోడమీద చిన్న ల్లి.

పెద్దబల్లి కూడా నవ్వి "అప్పారావ్ లా ఎందుకు చేస్తున్నదీ నాకు తెలుసు!" అన్న ది.

"అయితే మరి ఆ సంగతేదోచెప్పి,పుణ్యం కట్టుకుందూ" అని బ్రతిమిలాడింది చిన్న ల్లి.

"చెబుతాను. నిశ్శబ్దంగా విను. అప్పార వ్ స్వతహాగా అలాటివాడు కాకపోయినా, ప రేషన్ తర్వాత అంద పట్టుదలగా ఆ మం ం దిగననటం, మాటి మాటికీ దాహం, దాహం అనటం ఎందుకంటే- అప్పారావ్‌లోని ర ం అంతా అతనిదే కాదు- ఇందాక ఆపరేష న్ అవగానే ఒక సీసాడు ర క్తం ఎక్కించా ను చూశావ్‌కదా- ఆ ర క్తం ఒకపెద్ద మనిషిది. ఆయన ఈ వూరి మునిసిపల్ చైర్మన్. ఆయన జీవితంలో ముఖ్యమైన పాత్ర వహించేవి రెండే- ఒకటి పదవి- రెండు దాహం- అంటే డబ్బు దాహం- ఆయన ప్రాణాలయినా ఇస్తాడుగాని పదవి మాత్రం వదలడు. సింహాసనం దిగనంటాడు, మధ్యమధ్యలో దాహం, దాహం అంటుంటాడు. ఆయన ర క్తం ఇతనికి ఎక్కించటంతో, ఇతను కూడా తానెక్కిన మంచం దిగనంటాడు. దిగనుకాక దిగనుకాక దిగనంటాడు. మధ్యమధ్యలో దాహం, దాహం అంటాడు- అదీ కథ" పెద్ద బల్లి చెప్పటం ఆపింది.

"నువ్వు చెప్పింది చాల వింతగా వుంది. అలాటి పెద్దమనిషి అసలు ఈ హాస్పిటల్‌కి ర క్తదానం ఎలా చేశాడంటావ్!" దర్శక లోపం పట్టుకున్న సినిమా ప్రేక్షకుడిలా అడిగింది చిన్నబల్లి.

పెద్దబల్లి పెద్దగా నవ్వి "ఆమధ్య మంత్రి గారు ఈ బ్లడ్‌బాంక్‌ను ప్రారంభంచేసి, తనూ కొంత ర క్తదానం చేశారు, మంత్రిగారే ర క్తదానం చేయగా, తను చేయకపోతే చులకనగా వుంటుందనీ, అదీకాక తన దేశ భక్తినీ కొంచెం చూపించినట్టు వుంటుందనీ, పెద్ద ఆలోచనచేసిన తర్వాతనే- చైర్మన్‌గారు ర క్తం దానం చేశారు."

చిన్నబల్లి ఆశ్చర్యపడబోయి, గోడమీద నించి క్రింద పడతానేమోనని భయపడి, ఆశ్చర్యపడటం మానేసింది. ***